# మట్టిలో మాణిక్యం

SUSHMITHA ANKAM



RUBY IN THE SOIL

సుస్మిత అంకం

# RUBY IN THE SOIL

# మట్టిలో మాణిక్యం

Ankam Sushmitha
ALUMNA
TSWRDC, Nizamabad

SCHOOL OF
EMERGING WRITERS

We sincerely thank

Sri.D. RONALD ROSE

Secretary, TSWREIS

Book Title : **Ruby in the Soil -** మట్టిలో మాణిక్యం

Author : Ankam Sushmitha
Editor : Dr. K. Sandhya Deepthi
ISBN : 9789395944113
First Edition : 2022

Copyright© **Ankam Sushmitha**
The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

The 100 A.M. Project
SCHOOL OF
EMERGING WRITERS
TSWRDC, Nizamabad
www.schoolofemergingwriters.com
schoolofemergingwriters@gmail.com/ 98495 47239

# ముందుమాట

'లోకో బిన్నరుచి' అన్నది సామెత సమాజంలో రకరకాలభావాలు గలవాళ్ళుంటారు, ముందు మనం వ్యక్తులను చదవడానికి ప్రయత్నం చేయాలి. మనుషుల్ని అర్థం చేసుకోవడం ద్వారా పరిస్థితులు అర్థమవుతాయి. ఎంతసేపు మన వైపు నుంచే కాదు ఇతరులవైపు నుంచి కూడా ఆలోచించే ప్రయత్నం చేయాలి. అయితే ఇవి మంచి కోణంలోనే ఉండాలి. ప్రస్తుత సమాజంలో మానవత విలువలు శూన్యమైపోతున్న దశలో కష్టాలను, సమస్యలను అవమానాలను ఎదుర్కొని ఉన్నత స్థానంలోనికి ఎదిగిన అమ్మాయి జీవితమే ఇందులోని కథాంశం. మన చుట్టు ఉన్న ప్రజల్లో మార్పు తీసుకురావటానికి చేసినవి చిన్న ప్రయత్నమే "మట్టిలో మాణిక్యం". "మట్టిలో మాణిక్యం' అనే కథలో ఎంచుకున్న అంశం చాలా విలక్షణమైనది. ఈ కథలోని పాత్రలు మన నిత్యజీవితంలో జరుగుతున్న సన్నివేశాలను ప్రతిబింబిస్తున్నాయి. ప్రధాని పాత్ర అయిన కీర్తి ద్వారా సమాజంలోని మానవత దృక్పథంలో మార్పును కొరుకోవటం నేరవేరింది. రమణ, కమలపాత్రలద్వారా సమాజంలో మానవత విలువలు శూన్యంగా ఉన్నాయని అర్థమవుతుంది.

కమలతన కూతురి జీవితం తనలా మారకుడదు అని ఆ తల్లిదండ్రులు పడిన శ్రమ గుర్తించదగినది. ప్రధాన పాత్ర చుట్టూ కథాంశం ముందుకు సాగుతుంది. తల్లిదండ్రులు ఏ పరిస్థితులలో ఉన్న పిల్లల్ని ఉన్నత స్థానంలో నిలబెట్టాలి అనే తపన మనకు కనిపిస్తుంది. కీర్తి అనేక సవాళ్ళను ఎదుర్కొని జీవితంలో ఉన్నత స్థానంలో నిలబడింది. తనలాంటి వాళ్ళ జీవితాలలో మార్పులను తీసుకురావాలని, సమాజానికి సందేశాన్ని ఇవ్వటమే ఈ కథలోని అంశం.

**కె. సరిత**
తెలుగు లెక్చరర్
టి.ఎస్.డబ్ల్యూ.ఆర్.డి.సి., నిజామాబాద్.

# గెలిచిన జీవితాల కథలు

తెలుగు నాట యివ్వాళ్ళ ఒక కొత్త విప్లవం తలెత్తింది. వందలాది మంది బడి చెల్లెండ్లు, తమ్ముండ్లు రచనలు చేసి వాటిని పుస్తకాలుగా ప్రచురిస్తున్నారు. బాలవికాస కార్యకర్త గరిపెల్లి అశోక్ గారి రికార్డుల ప్రకారం ఇటీవల వచ్చిన పుస్తకాలు మూడు వందల ఎనభైకి పైగా ఉంటే అందులో ఒక్క తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చిన పుస్తకాలు మూడువందలకు పైగా ఉండడం విశేషం.

ఆ కోవలోనే యివ్వాళ్ళ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల (విద్యాలయం) కళాశాల (సంక్షేమ) నిజామాబాద్ కొత్త చరిత్రను నమోదు చేస్తోంది. ఏకంగా హైదరాబాద్ జాతీయ పుస్తక మేళా సాక్షిగా పదికి పైగా పిల్లలు రాసిన పుస్తకాలను ప్రచురిస్తుంది.

సంకల్పం, కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్ గారిదైతే, సారధ్యం డా॥ సంధ్యాదీప్తి గారు వహిస్తున్నారు.

చిరంజీవి సుస్మిత రాసిన "వయ్యి" "మట్టిలో మాణిక్యం" ఇవి ఆ చిన్నారి మనస్సులోంచి పుట్టిన అక్షర మాణిక్యాలు, వజ్రాలు, పగడాలు, ముత్యాలు, వాటిని ఏర్చి కూర్చి ఈ పుస్తకంగా ప్రచురించారు.

పేదరికం శాపం కాకూడదని అందులోను అంటరాని వర్గాలుగా, నిమ్న వర్గాలుగా జీవించి అందులోని సాదకబాదకాలను చవిచూస్తే ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా తెలిపే రచనగా రచయిత్రి తన మాటల్లో పేర్కొంది. అంతేకాదు తన ఈ రచన బీద ప్రజలకు అంకితం అనడం ఆమెకున్న నిబద్ధతకు తార్కాణం.

నిజానికి ఒక మ్యూసింగ్స్ లాగా వివిధ అంశాల ఆలోచనలను తన రచనగా మలిచిన సుస్మిత తన కల తారసపడిన ప్రతిదానిని తన వస్తువుగా చేసుకుంది. పరిశీలనాశక్తి లేనిదే ఇది సాధ్యం కాదు మరి.

ఆహారాన్ని వృధాగా పారేయడం మనం అనేక మార్లు చేస్తుంటాం. దానిని గురించి చెబుతోంది రచయిత్రి. మురికివాడలోని వారి స్థితిగతుల గురించి వాపోతుంది. వేసుకునే బట్టల వంటి వాటిని సమాజం ఎంత తక్కువగా చూస్తుందో, కమల పాత్రల ద్వారా చెబుతోంది.

ఇలా తాను విన్న ప్రత్యక్షంగా చూసినా లేదా తన చుట్టు ప్రక్కల జీవితాల్లో గమనించిన అంశాలను తన రచనలో కూర్చిన సుస్మిత ముగింపులో 'కీర్తి'ని గెలుచుకున్న జీవితానికి నిదర్శనంగా నిలపడం తనలోని ఉన్నత ఆలోచనలకు, ఆశయాలకు నిదర్శనంగా నిలుస్తుంది. పేదరికం, లేదా పేదలుగా పుట్టడం ఎదుగుదలకు సంకల్పబలం ఉంటే ఉన్నత లక్ష్యాలను చేరడానికి అడ్డంకులు కావని, లక్ష్యసిద్ధి ఉంటే దేనినైనా సాధించొచ్చు అని తన పాత్రల ద్వారా సుస్మిత తెలపడం గొప్ప ముచ్చట. నిజానికి నేడు తెలంగాణ గురుకులాల్లో మనం చూస్తున్నది అదే.

ఇవ్వాళ్ళ వందలాది మంది 'కీర్తి'లు కీర్తిశిఖరాలై ఎవరెస్టు పైన మెరుస్తున్నారు. ఇప్పుడు మన సుస్మిత కూడా బాలల సాహితీ లోకంలో మెరవడం అభినందనీయం.

తెలంగాణ బాలల రచనా లోకంలో కొత్త చరిత్రను రాస్తున్న గురుకుల విద్యాలయాల సంస్థను ఈ సందర్భంగా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

నేను ఆ సంస్థ ఉద్యోగిగా తొలి ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించానని గర్వంగా చెప్పుకుంటున్నాను. కారణం నా బాల సాహిత్య రచనకు తొలి బీజం పడింది. నేను పని చేసిన సిర్పూర్(టి) విద్యాలయంలోనే!

మరోసారి మా అమ్మాయి సుస్మితకు ఆశేరభినందనలు. డా॥ సంధ్యాదీప్తికి అభినందలు జయహో బాల సాహిత్యం!

**డా. పత్తిపాక మోహన్**

కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి యువ విశిష్ఠ సాహిత్య పురస్కార గ్రహీత
ఆఫీసర్ ఇంచార్జ్, నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా, బెంగళూరు.

# Author's Note

Poverty is a curse in the society and such people are realed as untouchables and lower races. Even in the current mudi story of Ruby in the soil how a girl in severe poverty straightened her life and was able to provide a good life for her parents, if they think that there are hardships, they will remain as a stone in the mud they come up like a ruby in the soil only when they face difficulties and take a step forward. The difficulties faced by the poor people in this story of mine will clearly show the perspective of the society to words them.

A ruby in the soil is dedicated to poor people.

---

సమాజంలో బీదరికం అనేది శాపం వంటిది. మరియు అలాంటి వాళ్ళని అంటరాని వర్గాలుగా, తక్కువ జాతులుగా భావిస్తు ఉంటారు. ప్రస్తుత మట్టిలో మాణిక్యం కధానికలో కూడా కఠిన బీదరికంలోని ఒక బాలిక ఎలా తన జీవితాన్ని చక్కదిద్దుకుందీ, తన తల్లిదండ్రులకు ఒక మంచి జీవితాన్ని అందించగలిగింది. కష్టాలున్నాయిగా అనుకుంటే అలాగే మట్టిలో ఒక రాయిగా ఉండిపోతారు, కష్టాలను ఎదుర్కొని ముందడుగు వేసినప్పుడే మట్టిలో మాణిక్యంలా పైకి వస్తారు. నా ఈ కథలో పేదప్రజలు ఎదుర్కొనే కష్టాలు ఒడిదుడుకులు, వారిపట్ల సమాజం యొక్క దృష్టికోసం గురించి స్పష్టంగా తెలియజేయటమైనది.

మట్టిలో మాణిక్యం బీదప్రజలకు అంకింతం.

Ankam Sushmitha

CHIEF EDITOR:

Dr. K. Sandhya Deepthi

ILLUSTRATIONS BY:

Lingampally Venkatesh

# Editor's Acknowledgement

My sincere thanks to Emmadishetty Gowthami, Graphic Designer, Nizamabad for patiently engaging in type setting and designing process and Alluri Krishna Prasad Garu, Paramount Publishers, Hyderabad for offering timely help with the allotment of ISBN and also bringing out the printed version of the book. I also thank Ligampally Venkatesh, JNTU College of Fine Arts, Hyderabad for helping the author improvise her ideas into wonderful sketches in the book. I specially thank Ms. K. Lavanya, Principal, TSWRDC, Nizamabad for her unflinching encouragement towards all the literary activities we undertake to help students discover their creative potential. I thank all my colleagues for extending their support towards all the reading and writing programmes at the college.

I thank the esteemed officials at the Head Office, TSWREIS, Hyderabad for their warm support, effective feedback and direction at every phase of the book publishing process and making the journey smooth for our young and upcoming authors. My cordial thanks to Mr. Varun Sharma for showing earnest enthusiasm towards understanding the intellectual and creative contexts of the student community and Dr. Pavani Ayinampudi for continually sharing and reflecting through her own poetic journeys; reinforcing a worthwhile literary engagement.

My heartfelt thanks to Telangana's most loved Children's Literature writer Dr. Pattipaka Mohan, Kendra Sahitya Academy Children's Literature Awardee for writing an intriguing foreword to this work. His continued passion towards literature, especially to enter the immaculate universe of the child—the child who dwells in all of us—is admirable without exception.

My deep gratitude goes to Sri. D. Ronald Rose, Secretary, TSWREIS, for his steadfast encouragement towards literary projects as we look forward to creating an extensive creative expression among students — also for the smooth execution of 100 A.M. project and supporting School of Emerging Writers at TSWRDC, Nizamabad.

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers
TSWRDC, Nizamabad



# మట్టిలో మాణిక్యం

ఈ సమాజంలో రెండు రకాలప్రజలు ఉన్నారు. కాని మనం మొదటి రకంకి చెందిన సమాజాన్ని మాత్రమే చూస్తున్నాము. మొదటి రకానికి చెందిన ప్రజలు ఇలా ఉంటారు. వారికి నివసించడానికి మంచి మంచి భవనాలు అన్ని సౌకర్యాలు కలిగిన ఇళ్లను నిర్మించుకొని జీవిస్తున్నారు.

# Ruby in the Soil

There are two types of people in this society. But we see only the first type more often. People of the first type have nicely built houses with all the comforts to live in them.



Ankam Sushmitha

## మట్టిలో మాణిక్యం

వారి కోరిక ప్రకారం వారికి నచ్చిన ఆహారాన్ని తీసుకుంటున్నారు. ధరించడానికి మంచి మంచి రంగుల దుస్తులను ధరిస్తున్నారు. వారి జీవితాన్ని ఎంతో ఆనందంగా జీవిస్తున్నారు. వాళ్ళు ఎక్కడికి వెళ్ళిన సరే వారికి సమాజంలో మంచి గుర్తింపు మంచి పలుకుబడి ఉంటుంది.

## Ruby in the Soil

The eat food according to their desire. And they wear colorful clothes. They are happy wherever they are go as they are well-known in the society.





వారికి ఏది కావాలి అన్నా సరే వారికి అందించే మనుషులమధ్య బ్రతుకుతున్నారు. వారు ఉద్యోగం కోసం పనులకోసం వెళ్ళితే చాలు వారికి ఉద్యోగం వస్తుంది. ఒక వేళ వారికి కావలిసిన ఉద్యోగం రాకపోయినా సరే డబ్బులను ఇచ్చి మరి ఉద్యోగాన్ని చేజిక్కించుకుంటారు.



They live among people who give them whatever they want. They just go for a job and they get a job. Even if they don't get the job they know how to get one by using money.

అలాంటి వారికి ఎలాంటి బాధలు వచ్చిన తోటి వారు వచ్చి వారిని ఆదుకుంటారు. వారికి సరిపడినంత ఆహారాన్ని వాడుకోకుండా మిగలిన ఆహరాన్ని వృధాగా పారేస్తున్నారు. వారికన్న తక్కువ స్థాయిలో ఉన్న వారిని అసలు లేక్కచేయారు.



No matter what kind of suffering such people face, their peers will come and help them. They do not know how to be careful with food and keep wasting the food most of the times. Those who are inferior to them are not counted at all.





ఇంకా రెండో రకం ప్రజలు పేదవారు వారి కష్టాలను మనుము చూడలేకపోతున్నాము. వారిని ఎవరు ఆదుకులేకపోతున్నారు. వారికి ఈ సమాజంలో గుర్తింపు లేకుండాపోతుంది. ఒక బీద కుటుంబానికి చెందిన కమల, రమణ అనే ఇద్దరు దంపతులు ఉండేవారు. రమణకు ఒక కన్ను కపపడేది కాదు. వీరు చాలా దీనపరిస్థితి కలిగినవారు.



The second type of people are the poor, whose sufferings we cannot see. They are not supported by anyone and have no recognition in the society. Therelived apoor couple named Kamala and Ramana. Ramana could not see through one of his eyes. They are very poor.

వారికి కనీసం ఒక పూట సరిగా తినడానికి తిండి ఉండేది కాదు. వాళ్ళకు కనీసం ఒక పూట గడవాలన్న చాలా కష్టంగా ఉండేది. వాళ్ళు మురికి వాడలో చిన్న పూరి గుడిసెలో నివసించే వారు. తినడానికి ఆహారం, ధరించడానికి దుస్తులు, తాగడానికి కనీసం మంచి నీళ్ళు కూడా ఉండేవి కావు.



They did not have enough food to eat at least once in a day and it was difficult for them to continue to live on. They lived in a small hut in a slum. They did not have proper clothes to wear and sometimes, not even good water to drink.





ఆ పూరి గుడిసెలో విద్యుత్ కూడా సరిగా లేకపోవడంతో ఆ చీకటిలోనే జీవితాన్ని కొనసాగించే వారు. వీరు ఇలాంటి దీన పరిస్థితిలో ఉండడానికి కారణం వారికి విద్య లేకపోవడం. సమాజంలో వారికి ఒక గుర్తింపు లేకపోవడం.



They used to live their lives in darkness as there was no electricity in that hut. The reason they are in such poor condition is their lack of education and lack of identity in the society.

సమాజంలో ప్రజలు వీరిని లెక్కచేయకపోవడం వలన వీరు ఇలా దీన పరిస్థితిలో ఉన్నారు. చెత్త కుప్పలో పారేసిన కుళ్ళిపోయిన ఆహారాన్ని తినేవారు. ఒక వేళ ఆ చెత్త కుప్పలో ఆహారం లేకపోతే వారు ఆరోజు పస్తులు ఉండేవారు.



They are in such poor condition because people do not consider or count them in the society. They are those who eat decayed food thrown on the garbage heap. Ifthere is no food in the garbage, they are even poorer that day.





రమణ, కమలఎన్నో సార్లు పనులు చేయడానికి వెళ్ళిన కాని వారిని ఎవరు కూడ పనిలోకి తీసుకునే వాళ్ళు కాదు. ఎందుకంటే వారికి విద్య లేదు మరియు వాళ్ళ దుస్తులని చూసి ఎవరు కూడా పనిలోకి తీసుకోవడానికి ఇష్టపడేవారు కాదు. వారు పనులు కోసం వెళ్తే వారు వీరితో ఇలా అనేవారు.



Ramana and Kamala went to work many times but no one would hire them as they do not have education. No one wants to hire them after looking at their clothes. The conservation between the couple and the owner goes like this:

**కమల, రమణ :** అయ్యా! మా కు మీ హోటల్‌లో ఏదైనా ఒక పని ఉంటే ఇవ్వండయ్యా. మీరు ఎలాంటి పని చెప్పిన చేస్తాము. మాకు ఏదైన పని ఇవ్వడయ్యా.

**యజమాని :** చేయడానికి మా హోటల్‌లో ఏమి పని లేదు మీరు ఇక్కడి నుండి వెళ్ళిపోండి.

**కమల, రమణ :** అలా మాట్లాడకండి అయ్యా! ఎలాగైనా చేయడానికి ఎదో ఒక పని ఇవ్వండయ్యా.



**Kamala, Ramana :** If there is any work for us in your hotel, we will do whatever you tell us. Please give us some work.

**Owner:** There is nothing to do in our hotel, so get out of here.

**Kamala, Ramana :** Don't talk like that, give us something to do anyway.


HOTEL



**యజమాని :** మీలాంటి వారికి మా లాంటి హోటల్‌లో ఎలాంటి పనులు లేవు. మీ దుస్తువులు ఎలా ఉన్నాయి. అలాగే మీకు విద్య కూడా లేదు మీలాంటి వారిని పనిలోకి తీసుకుంటే మా హోటల్‌కి కష్టమర్లు ఎవరు కూడా రారు కావున మీరు ఇక్కడి నుండి వెళ్ళిపోండి.

**కమల, రమణ :** మీ కాళ్లు పట్టుకుంటామయ్యా ! అలా మాట్లాడకండి ఏదో ఒక పని ఇవ్వండయ్యా !



**Owner:** People like you don't have any jobs in a hotel like ours. Look at your clothes! If we hire people like you, no one will come to our hotel. So get out of here.

**Kamala, Ramana :** I will hold your legs, don't talk like that, give me something to do.

**యజమాని :** మీకు ఇలా చెప్తే వినరు అని అంటూ తన దగ్గర ఉన్న పని వారితో కమల, రమణను బయటకు నెట్టెస్తారు.

అప్పటి నుండి వారికి ఏమి చెయ్యాలో అర్థం కాలేదు. దానితో వారు భిక్షాటన చేయడం ప్రారంభిస్తారు.



The owner's workers pushed Kamala, Ramana out saying that they will not listen if he tells them softly. Since then they don't know what to do and they start begging.


HOTEL



వారు రోజు రోడ్డుప్రక్కన బిచ్చం ఆడుక్కునేవారు. అలాంటి వాళ్ళ పరిస్థితిని చూసి పక్కనుండి వెళ్ళేవారు కూడా ఎవ్వరూ సహాయం చేసే వారు కాదు. మరియు వాళ్ళను చాలా చులకనగా చూసేవారు.



They used to beg by the side of the road every day, but those who passed by would not help them and look down upon them.

సూటిపోటి మాటలతో నిందలు వేసేవారు. మరి కొంత మంది ఇలా అనేవారు. “మీకు కాళ్ళు చేతులు ఉన్నాయి కదా ఎందుకు భిక్షమెత్తుకోవడం” అని అంటుండేవారు. వారు ఆ మాటలకి బాధపడేవారు. కాని తిరిగి ఏమి అనే వాళ్ళు కాదు.



People would accuse them with disturbing words and some wouldask them like this:when you have legs and arms properly working,why are you asking for alms? They cannot do anything except to silently bear the rejection and suffer.





ఎందుకంటే వారికి వారు ఉన్న దీనపరిస్థితికి గలకారణం తెలుసుకొని సమాజానికి మాత్రం సమాధానము చెప్పలేకపోయేవారు. వారు వచ్చిన ప్రతి బస్సు, ఆటో మరియు ఇతర వాహనాలదగ్గరికి వెళ్ళి భిక్షం అడుక్కునేవారు. ప్రతి ఒకరి దగ్గర చేయిచాచి డబ్బులను అడిగేవారు.



Because they know the cause for the situation they are in but were not been able to answer the society. They approached every bus, auto and other vehicles that come. They would block the vehicles from moving and used to ask for money.

అక్కడ ఉన్న ప్రజలలో ఎవరో కొంత మంది మాత్రమే వారికి సహాయం చేసేవారు. వారి ప్రాణాలకు తెగించి సైతం రోడ్డుపై వెళ్లే వాహనాలమధ్యలో అడుక్కునేవారు. వారికి కనీసం ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందేది కాదు.



There were only a few people who help them. Sometimes, they would even risk their lives by going between the moving vehicles on the roads to beg. The government also did not offer any help to them.





అలా వారు కొన్ని సంవత్సరాలతరువాత కమలగర్భం దాల్చింది. అలాంటి సమయంలో కూడా వారికి తినడానికి మంచి ఆహారం ఉండేది కాదు. తాను గర్భవతి అయినా సరే బాధపడుతూ బిచ్చం ఎతుకోవడానికి వెళ్ళేది.



After few years, Kamala becomes pregnant and even then they did not have good food to eat.Though she was pregnant, she stillbegged for alms.

అలాంటి సమయంలో తనను చూసి ఎవరు కూడా పట్టించుకునే వారు కాదు. తినడానికి ఆహారం తాగడానికి మంచి నీళ్ళు కూడా ఇచ్చేవారు కాదు.



Even during such hard times, no one cared for her, did not even give her food to eat or water to drink.





అప్పుడు కమలచెత్త కుప్పలో పారేసిన కుళ్ళిపోయిన ఆహారాన్ని తినేవారు. అలా గడుస్తున్న సమయంలో కమల, రమణ ఒకనాడు ఇలా అనుకున్నారు. మనకు పుట్టబోయే బిడ్డ మనలాగా కష్టపడుతూ కాకుండా మంచి స్థాయిలో –ండాలంటే తనను మనం బాగా చదివించి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేలా చేయాలి.



Kamala would take and eat the foul food thrown away on the garbage heap. Around that time, Kamala and Ramnana thought that like this: “If we want our unborn child to be at a good level one day, instead of struggling like us, we must give them education so that they can have good reputation in the society.”

తనకు ఏ కష్టం కూడా కలగకుండా చూసుకోవాలి. ఉన్నత చదువులు చదివించాలి. మరియు ఈ సమాజానికి మనలాంటి వాళ్ళు అనుకుంటే ఏదైనా సాధించాగలరనే నమ్మకం కలిగించాలి. కావున మన కడుపున పుట్టబొయే బిడ్డకు మంచి విద్యను అందించాలి అని అనుకున్నారు.



The couple want to make sure that their child should not face any difficulty; that he should get higher education. Only then this society can believe in people like them and they too can achieve anything. So, they decided to provide good education to their unborn child.





కమలఎప్పటిలాగే ఆడుక్కోవడానికి వెళ్ళింది. ఆ సమయంలో తనకి పురిటి నొప్పులు మొదటయ్యాయి. అప్పుడు రమణకి ఏం చేయ్యాలో తోచలేదు. అలాగే ఎన్నో నొప్పులను భరిస్తూంది.



Kamala went to beg as before and at that time she began to have stomach pain. Ramana did not know what to do. Kamala has borne severe pains on the road itself.



Ankam Sushmitha

రమణ రోడ్డుపైన వాళ్ళే వారిని సహాయం అడిగాడు. కానీ ఏవరు కూడా తనను పట్టించుకోలేరు. తను రోడ్డు ప్రక్కనే ఆడబిడ్డకు జన్మను ఇచ్చింది.



Ramana asked passersby for help but none of them paid any attention to him. Kamala then gave birth to a baby girl on the side of the roadwhile suffering pains.





ఆ సమయంలో తన భర్త రమణ తన కూతురిని మరియు కమలను తన ఇంటికి తీసుకొని వెళ్ళిపోయాడు. అలాంటి ఆ సమయంలో కూడా కమలకు మరియు తన బిడ్డకు మంచి ఆహారం ఉండేది కాదు.



Ramana took his daughter and Kamala to his home. Even after the birth of their child, the couple did not have good food to eat.

అలా వాళ్ళు చాలా బాధపడేవారు. మరియు వాళ్ళ కుటుంబ పరిస్థితి మరింత దీనంగా మారింది. అలా రోజులు గడుస్తున్నా కొద్దీ కమలఅనారోగ్యానికి గురైంది. ఎందుకంటే తన గర్భంలో ఉన్నపుడు మంచి ఆహారం తీసుకోలేకపోవడంతో తను ఆనారోగ్యానికి గురైంది.



Thus, they suffer a lot and the condition of their family becomes poorer. As the days passed,Kamala fell ill because she couldn't take good food earlier when she was pregnant.





అప్పుడు కమలరమణతో ఇలా అంటుంది. నా ఆరోగ్యం క్షీణిస్తుంది. కావున నువ్వు మన కూతరిని జాగ్రత్తగా చూసుకో, మన పరిస్థితి మన కూతురుకి రాకుండా తన ఉన్నతస్థాయికి ఎదగడమే నా చివరి కోరిక అని చెప్పి కలమ కన్ను మూసింది.



Then Kamala tells Ramana that her health is deteriorating; so she asks him to take care of their daughter. Kamala says, “Our situation must not affect our daughter and my last wish is to see her rise to great heights”

కమలమరణించే సమయంలో తన కూతురికి రెండు నెలలు నిండి ఉంటాయి. రమణ కొన్ని రోజులు అదే బాధలో ఉండిపోయాడు. ఇలా ఎన్ని రోజులు ఉండిపోవాలని తనను తాను ఆలోచించుకుంటూ గట్టిగా గుండె ధైర్యం తెచ్చుకున్నాడు.



At the time of Kamala's death,the couple's daughter was two months old and Ramana remained in loss and pain, thinking to himself how many days he should suffer like this. He took courage.





అప్పుడు తన కుతూరు ఎదుగుతున్న వయసును చూసి తనకు 'కీర్తి' అని నామకరణం చేసాడు. అలా రెండు సంవత్సరాలు నిండాకా కీర్తికి మంచి మాటలు మరియు ఆలోచనలు, పద్ధతులు నేర్పిస్తూ మరోప్రక్కన కష్టపడుతూ తన బిడ్డను చూసుకుంటూ అలా తాను జీవితాన్ని కొనసాగిస్తున్నాడు.



Seeing his daughter grow, he named her Keerthi. After completing two years, he taught good words and thoughts to his daughter. On the other hand, he is also struggled to take care of his child and continued living his life.

కీర్తి ఎదుగుతున్న సమయంలో రమణ తన భార్య చెప్పిన విషయాలు అన్ని తన కూతురికి చెప్పుతూ ఇలా అన్నాడు. 'అమ్మా! కీర్తి నువ్వు ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే మీ అమ్మ చివరి కోరిక' కావున తను చెప్పినట్టు నువ్వు మంచి స్థానంలో ఉండాలంటే ఎలాంటి కష్టాలు ఎదురైన ఎన్ని సమస్యలు వచ్చిన మంచి చదువుకోవాలి. ఒక ఉన్న స్థాయిలో ఉండాలి.



When Keerthi was growing up, Ramana told his daughter all the things that his wife had told him. He revealed to Keerthi that her mother's last wish for her is to see her reach great heights. He told his daughter, “As your mother said, if you want to be in a good position, you should study no matter how many problems you face.





ఈ సమాజంలో మనలాంటి వారికి మంచి గుర్తింపు రావాలి. నువ్వు ఎలాగైనా నీ తల్లి కోరికను నెరవేర్చాలి. తన కూతురికి ఏ సమస్య రాకుండా ఏ కష్టం రాకుండా చదివిస్తూ అన్నింట్లో ముందుండేటల్లు ప్రోత్సహించేవాడు. అప్పటి నుండి కీర్తిని ఒక ఆలోచన మొదలైంది. వారి కుటుంబం ఏంటో వారి పరిస్థితి ఎంటో అర్థం చేసుకుంటుంది. తన తల్లిదండ్రి పడ్డ కష్టాన్ని మరియు బాధను తలుచుకుంటూ ఎంతో ఏడుస్తుంది.



People like us should get a good recognition in this society. You should fulfill your mother's wishes no matter what. Since then Keerthi began to have an idea and understood what their family is and what their situation is and cries for her mother, and father's suffering.

తన తల్లి మరణించడానికి కారణం ఈ సమాజమే కాబట్టి తన బాధను ఒక సవాలుగా తీసుకొని తన తల్లి కోరికను ఎలాగైనా నేరవేర్చాలని అనుకుంటుంది.



This society is the cause of her mother's death. So she turns hersufferinginto hard work and begins to work towards fulfilling her mother's wish.





తన విద్యను ప్రారంభించిన మొదటిరోజు నుండే అవమానాలు ఎదురుకోవడం మొదలైంది. తను అంగన్ వాడిలో చేరినప్పటి నుంచి తన స్నేహితులు చాలా చులకనగా చేసేవారు. అలాగే తనను ఎవ్వరూ పలకరించేవారు కాదు. కనీసం తనతో ఆడుకోవడానికి కూడా ఎవరూ అంగీకరించేవారు కాదు.



She started facing insults form the very first day of education, i.e. since joining the Anganwadi, she was looked down upon by her friends. Also, no one would greet her or at least agree to play with her.

దీనికి కారణం వారు బయట అడుక్కొని తినడం. తను పెరిగిన పరిస్థితులు. ఒకవేలపొరపాటున తన తోటివారు తనతో ఆడుకోవడానికి వస్తే వాళ్ళ తల్లిదండ్రులు సైతం విమర్శించేవారు. కావున తను ఎవరితో ఉండేది కాదు. ఈ దిశ నుండే తాను ఎన్నో అవమానాలకు గురైంది.



The reason for this is that they have grown up begging and eating outside. If by mistake her peers come to play with her, she would be criticized by their parents. So she was not with anyone right from the early stage as she was subjected to many insults.




మండల స్థాయి
1st RANK
2nd RANK

కీర్తి తన విద్యను కొనసాగిస్తున్న సమయంలో పదవ తరగతిలోనే మండలస్థాయిలో మొదటిస్థానం సంపాదించింది. తను రాత్రింబవళ్ళు ఎంతో కష్టపడి చదివేది. ఎప్పుడు తన పట్టుదలసమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఉండేది. తన పట్టుదలకృషి వల్లనే తను మండలస్థాయిలో మొదటి స్థానం తెచ్చుకోగలిగింది.



While pursuing her education, Keerthi secured first position atMandal level in class 10. She studied very hard day and night. She earned a good name in the society due to her persistent efforts.



Ankam Sushmitha

తన ప్రతిభను చూసి కళాశాలలో ఉచిత విద్యను అవకాశం లభించింది. పదోతరగతిలో సాధించిన మండలస్థాయిలో ఉత్తీర్ణత వల్ల కీర్తి కళాశాలకు వచ్చిన మొదటి రోజునే తనను తోటి విద్యార్థులందరు దగ్గరికి వచ్చి చాలా బాగా పలకరిస్తారు. దీనికి కారణం కీర్తి మండలస్థాయిలో మొదటిస్థానం సాధించడమే.



Recognizing her talent, the college offered her free education. As she secured first place at Mandal level in class 10, all her fellow students approach and congratulate her on the very first day. They all greet each other very well.





ఇదే విధంగా ఒకరోజు స్నేహితులందరూ మాట్లాడుతున్న సమయంలో కీర్తి తను బిచ్చమెత్తుకునే కుటుంబం నుండి వచ్చిందని తెలుస్తుంది. అప్పటి నుండి తన స్నేహితులందరూ తనతో ఉంటే వాళ్ళ హోదా తగ్గుతుందని, తనకు దూరంగా ఉండటమే మంచిదని నిశ్చయించుకుంటారు.



Likewise, one day when all the friends are talking to each other, it was revealed that Keerthi has come from a beggar's family. From then onwards, all her friends decided that if they stay with her, their status will decline and it is better for them to stay away.

దాంతో తను ఎంతో దు:ఖించేది కాని తన పట్టుదలను మరియు ఆత్మస్థైర్యాన్ని ఎప్పటికి వదిలేది కాదు. కీర్తి ఇలా కొనసాగుతున్న సమయంలో ఒకసారి ఒక కంపెని వాళ్ళు కళాశాలకు వచ్చి ఒక పోటీ పరీక్షను నిర్వహించారు.



She was deeply saddened by the changes happening around but she never gave up her perseverance and self-confidence. Once a company visited the college and conducted a competitive exam.





పోటీ పరీక్షలో మంచి మార్కులు సంపాదించి రాత పరీక్షలో ఉత్తీర్ణురాలు అవుతుంది. అలాగే రెండవ దశలో ఇంటర్వ్యూలో పాల్గొంటుంది. అందులో తన ప్రతిభను చూపి ఉద్యోగం సంపాదించింది.



Keerthi scored good marks in the competitive exam and also cleared the written exam. She participated in the second round of interview after which she secured the job.



Ankam Sushmitha

కాని తన తోటి విద్యార్థులు కీర్తి ఎదుగుదలను చూసి తట్టుకోలేపోయారు. దాంతో ఆ కంపెని యజమాని దగ్గరికి వెళ్లి, ఆ ఉద్యోగాన్ని ఎలాగైనా వారికి ఇవ్వాని, ఎన్ని డబ్బులైన ఇస్తామని మాట్లాడుతారు. అప్పుడు ఆ యజమాని వాళ్ళు ఇచ్చే డబ్బులకి లొంగి వారికి ఉద్యోగాన్ని ఇవ్వాలని నిర్ణయంచుకుంటారు.



But her fellow students couldn't bear to see her fame rise. So they approach the owner of the company and insists them not to give this job to Keerthi. Then the employer decides to accept the money offered by them and give them the job by denying Keerthi.





ఆ సమయంలో కీర్తి వెళ్ళి ఇలా మాట్లాడుతుంది "మీకు డబ్బులపై ఉన్న ఆశతో నాలాంటి ప్రతిభ గలవిద్యార్థులకు ఉద్యోగం ఇవ్వలేకపోతున్నారు, మీరు కనుక ఉద్యోగం నాకు ఇప్పిస్తే మీ కంపెనీని ఉన్నతస్థాయికి తీసుకువెళ్తానని, తనపై నమ్మకం ఉంచి ఎలాగైనా ఉద్యోగం తనకే ఇవ్వాలని ధైర్యంగా మాట్లాడుతుంది. కీర్త మాటలు విన్న ఆ కంపెనీ యజమాని ఆమె మటాలలో ధైర్యాన్ని పట్టుదలను గుర్తించి తనకి ఉద్యోగం ఇప్పిస్తారు.



Keerthi thentells the company officials that they are failing togive the job to talented students like her because of money. She confidently says that if the company offers her a job, she will take the company to a higher level. Listening toKeerthi's words, the owner of the company recognizes the courage and perseverance in her words and gives her a job.

ఇదే తనకు వచ్చిన మొదటి అవకాశం ఉద్యోగం పొందిన కూడా తన మనసులో " తాను ఒక బిచ్చగాడి కూతురిని అన్న మాట మెదులుతూనే ఉంది. ఆ విషయం చెప్తే ఎక్కడ ఉద్యోగం నుండి తీసేస్తారో అన్న ఆందోళనతో ఎవరికి చెప్పకోలేకపోయింది.



This is her first chance to work at a company, but she keeps worrying that if she reveals to anyone that she is a beggar's daughter, she could be fired.





అలాగే ఉద్యోగం ఒక నెలగడిచిపోయిన తర్వాత తనకు మొదటి జీతం లభిస్తుంది. ఆనందంతో తండ్రి దగ్గరికి వెళ్లి ఆ డబ్బును ఇచ్చేస్తుంది. దాన్ని చూసి రమణ ఎంతో సంతోషిస్తాడు. రమణ కళ్లు ఆనంద భాష్పాలతో నిండిపోతాయి.



A month passes by and Keerthi gets her first salary. She goes to her father with joy and gives the money to him. Ramana is very happy and his eyes are filled with joy.

ఆ సమయంలో తన తండ్రి కీర్తితో ఇలా అంటాడు. మనం ఎప్పుడు ఒకరి ముందు చేయి చాచి అడిగే వారిమే కాని ఎప్పుడూ కష్టపడి సంపాదించిన ఒక చెల్లి గవ్వ కూడా లేదు, ఇదే మనం కష్టపడి సంపాదించిన మొదటి వేతనం. నువ్వు ఎవరు ఊహించని రీతిలో చాలా పెద్దస్థాయిలో ఆ కంపెనిని నిలపెట్టాలమ్మ.



At that time, her father proudly told her, “Wehave always stretched our hands for money and never earned even a single penny. But, this is the first salary we earned by ourselves. So you need to do your best tomake your company grow in an astonishing way.”





ఈ రోజు మీ అమ్మేగనక ఉంటే నీ ఎదుగుదలను చూసి ఎంతో పొంగిపోయేది. తను ఎక్కడున్నా కూడా నీ ఎదుగుదలను చూసి సంతోషిస్తూనే ఉంటుంది అని తన తండ్రి రమణ కీర్తితో అంటాడు.



Ramanatold Keerthi that,“if your mother were here today, she would have been proud to see your grow. Wherever she is, she would be happy for your success.”

తన తండ్రి చెప్పిన మాటలను కీర్తి దృష్టిలో పెట్టుకొని ఆ కంపెని ఎదుగుదలకోసం తను పట్టుదలతో 24 గంటలు కంపెని కోసం కష్టపడుతూఉండేది. కీర్తి అప్పుడు కంపెని యొక్క ఎదుగుదలకోసం స్మార్ట్ టెక్నాలజి ఉపయోగించి కంపెనీని మరింత ముందుకు నడిపించేది.



Keerthi kept the words of her father in mind and worked tirelessly for the growth of the company 24 hours a day. She used smart technology to take the company much forward.


12
1
2
3
4
5
6
7
8
9
10
11



కొన్ని సంవత్సరాలతరువాత ఆ కంపెనీ స్థాయి ఎవరు అనుకోలేని విధంగా మారిపోయింది. కీర్తి తను ఉద్యోగంలో చేరిన రోజు ఆ కంపెనీ సాధారణ స్థాయిలో ఉండేది. కాని ఇప్పుడు ఆ కంపెనీ ఎవరు కూడా ఊహించని రీతిలో ఆల్ ఇండియా లో నెంబర్ వన్ కంపెనీగా మారింది.



After a few years, the status of the company changed significantly. The day Keerthi joined the job, the company was at a normal level but now, the company has stood first among other companies in India, in a way that no one expected.

ఇలా మారడానికి గలకారణం కీర్తి కృషి పట్టుదల. ఆ కంపెనీ ఎదుగుదలను చూసి చాలా మంది ఆ కంపెనీ ఎదుగుదలకు గలకారణం తెలుసుకోవడానికి వచ్చారు.



The reason for such a growth is Keerthi'shard work and perseverance. Many people who witnessed the growth of the company came to see the reason behind its success.





అక్కడికి వచ్చిన అందరూ ఆ కీర్తిని చూసి తను చాలా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయి కావచ్చు కావున తను ఈ కంపెనీని ఇంత మంచి పేరు తీసుకోరాగలిగిందని చాలా మంది అనుకునేవారు. ఆ కంపెనీ ఎదుగుదలకు కారణమైన కీర్తిని సత్కరించాలని అనుకుంటారు.



Everyone who came to the felicitation ceremony thought that she might be a girl from a rich family. So many people appreciated that she was able to bring this company such a good name. They wanted to honor her as her hard work led to the growth of the company.

ఆ సత్కారానికి ఎంతో మంది అతిథులు వస్తారు. అప్పుడు కీర్తి తన ప్రసంగంలో తన గురించి నిజాలు బయటపెడుతుంది. అప్పుడు ఆమె ఇలా మాట్లాడుతుంది. తను ఒక పేద కుటుంబానికి చెందిన అమ్మాయి అని తన తండ్రి రోడ్డుపైన భిక్షం అడుక్కుంటూ ఉంటాడని అని చెప్తుంది.



A lot of guests come to the felicitation ceremony. Keerthi, then in her speech reveals the truth about her. She says that she is a girl from a poor family whose father used to beg on the road.





అప్పుడు తన తండ్రిని కీర్తి ఆ వేదిక మీదకు పిలుస్తుంది. అక్కడికి వచ్చిన అతిథులు కీర్తిని వాళ్ళ తండ్రిని చూసి ఆశ్చర్యపోతారు. ఎందుకు అనగా అక్కడికి వచ్చిన అతిథులు ఒకనొకనాడు తన తండ్రిని బిచ్చం వేయ్యకుండా తను ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోకుండా తనను హేళన చేసిన వారు. కాబట్టి వాళ్ళు ఆశ్చర్యపోతారు.



Keerthi calls her father onto the stage and all the guests are surprised to see Keerthi and her father. The guests whoever came there were the ones who mocked her father when he was in danger and begging for help.

అప్పుడు కీర్తి ఇలా అంటుంది. తను చిన్నతనంలోనే తను తన తల్లిని కోల్పోయిందని. తన తల్లి మరణించడానికి గలకారణం తను తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు ఎవరు ఆదుకోకపోవడమే అని బాధతో చెప్పుతుంది. తను అంత బీదపరిస్థితిలో ఉన్నా సరే తన తండ్రి తల్లి ఆశయాలు నెరవేర్చగలిగిందని చెప్తుంది. తను ఇంతలా పట్టుదలతో ఎదగడానికి గలముఖ్యకారణం "ఈ సమాజంలో మార్పు రావడానికి అని చెప్తుంది.



Then Keerthi said that she lost her mother in her childhood and the reason for her mother's death was that when her mother was pregnant with pain, no one helped her. She said that she was able to fulfill her parent's ambitions even though she was in such a poor situation.Thereason why she is growing so persistently is to bring about a change in this society.





ధనికులు, పేదలు అన్ని భేదం వదలివేయాలని ఎవరైనా సరే ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవాలని చెప్తుంది. పేదవారు అయినా సరే అనుకుంటే దేన్నైనా సాధించగలరని నిరూపించడానికే తను ఇలా కష్టపడి తనకంటూ ఒక పేరును సంపాదించుకున్నానని చెప్తుంది.



She says that we should leave the distinction of rich and poor and help anyone in need. She asserted that she earned a name for herself by working hard only to prove that even the poor can achieve anything if they put their mind to it.

ఆ ప్రసంగం విన్న ప్రజలు ఆ రోజు నుండి ఎక్కడైనా పేదవారు కనిపిస్తే వారికి సహాయం చేయడం, వారికి కావలిసినవి అందజేయడం వారికి అన్ని రంగాల్లో అవకాశాలు ఇవ్వడం మరియు ఒక గుర్తింపు ఉండేది.



People who heard Keerthi's speech, form that day on, if they saw the poor anywhere, they would help them, give them what they needed and give them opportunities in all fields andhelpedthem gain an identity.



# :: కవిత్వం ::

పైస లేకపోవడం పాపమా, పని చేయక పోవడం నేరమా,

బట్టలు మురికిగా ఉన్నాయని పనిఇవ్వరు, ముఖం చూసి దోంగలా ఉన్నారు అని అనుకుంటారు.

పోని అడుక్కుందాం అంటే కాళ్ళు చేతులు బాగున్నాయిగా అనడం,

ఎన్నో కోట్లు దోంగ రూపాయిలు చేతులు మారుతున్న ఒక రూపాయి వేయడానికి మనస్సురాదు.

రోడ్డు మీద బిడ్డకు ప్రసవిస్తే చూస్తు నిలుచుంది ఈ సమాజం,

బిడ్డకు జన్మనించే ఆ తల్లి చనిపోతే పాపం అన్నవారున్నారు. కాని పరుగున ఊరికొచ్చి రక్షించే వారు లేరు.

కూతురికి ఒక కొత్త జీవితం ఇవ్వడానికి, రోజు ఎండలో ఉండేవాడు – ఆ నాన్న

బడికి వెళ్తే బతుకుండటం ఎందుకు అని నిందించడం,

కళాశాలకు వేళ్తే కన్నీరొచ్చేలమాటలు ఆనడం,

చివరికి తను ఒక మంచి ఉద్యోగం వచ్చిన తన చిన్నపట్టి కష్టలు ఏవరికి చెప్పడం లేదు.

కాని మైకు ఇచ్చి తనను మాట్లాడమన్నాప్పుడు,

తన తండ్రిని పిలిచి చూపించి సమాజానికి గట్టిగా అరిచి చెప్పింది.

మట్టిన పుట్టిన మట్టి జీవితన్ని అనుభవించిన, సమాజం నిందించిన చివరికి చీకొట్టిన మనిషి బిడ్డను అని.

Ankam Sushmitha

ఆ రోజు నేను పుట్టేటప్పుడు కన్నులు అపగించి చూసిన కాపాడలేదు మా అమ్మను.

కాని ఒకటే గుర్తుపెట్టుకోండి! నువ్వు బాగుంటే నీ ఇల్లు బాగునట్లు కాదు.

అందులో అందరు బాగుండాలి. నీ కుటుంబబం ఒకటి బాగుంటే సమాజం మొత్తం బాగునట్లు కాదు.

కనీసం మనిషిని మనిషిగా అయిన చూడండి. మీరు అప్పుడు వారికి దేవుడు అవుతారు.



Ankam Sushmitha

## About the Author



**Sushmitha's 'Ruby in the Soil'** talks about the ignored troubles which befall the most vulnerable as we witness before us, as a drowning fact. The beauty of the book lies in the fact that the young mind has chosen to reflect on the greatest peril of humanity, of a misplaced burden, of a constant catastrophe that deadly sinks into neglect, apathy and indifference. Ruby in the Soil is an autobiographical narrative which celebrates the greatest creative and spiritual triumph — making meaning, mastering the all pervading possibility of weaving the textual and the visual together — reminding us yet again the eternal and transcending quality or rather the gift of kindness and empathy that each of us need to earn. Sushmitha Ankam's parents Lavanya and Gangadhar Ankam remain the foremost inspiration for her. She graduated from TSWRDC, Nizamabad (2019 - 2022) and hails from Laxmapur village, Nizamabad district, Telangana

SCHOOL OF
EMERGING WRITERS
www.schoolofemergingwriters.com

ISBN 978-93-95944-11-3
9 789395 944113